క్లుప్తంగా

17,18న వైభవంగా క్రిస్మస్ వేడుకలు

ఎమ్మెల్యే కోన రఘుపతి



బాపట్ల: బాపట్ల పట్టణంలో డిసెంబర్ 17, 18 తేదీల్లో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. సోమవారం కోన చాంబర్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 17న ఏబీఎం గ్రౌండ్స్ లో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రఖ్యాత సువార్తికులు డాక్టర్ పాల్ దినకరన్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నట్లు వెల్లడించారు. 18న సేవకుల కూడికతో పాటు ప్రత్యేక స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వడ్డిముక్కల డేవిడ్, గేరా మణిభూషన్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, నాయకులు ఉన్నారు.

చేనేత కార్మికుల మజూరీల పెంపుపై వినతి



భట్టిప్రోలు: చేనేత కార్మికుల మజూరీలను పెంచాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద సమితి నిర్వాహకులు సోమవారం ధర్నా నిర్వహించారు. సమితి నాయకులు ఎం. సత్యన్నారాయణ, ఎం. వెంకట్రావు, జి. బాలాజి తహసీల్దార్ డి. వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా చేనేత జౌళి శాఖాధికారిణి వి. వనజతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు దొంతు శ్రీనివాసరావు, బి. నాగమల్లేశ్వరరావు, కె. మోహన్‌రావు, మద్రివాడ వెంకట్రావు, డి. యోగేశ్వరరావు, బి. శ్రీనివాసరావు, మోహన్‌రావు పాల్గొన్నారు.

'స్పందన'కు 8 అర్జీలు



రేపల్లె: స్పందన కార్యక్రమానికి 8 అర్జీలు అందినట్లు ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జాన్‌పీటర్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఆయన అనంతరం మాట్లాడారు. పెనుమూడి కృష్ణానది ఒడ్డున కర్మకాండలు జరుపుకునేందుకు వసతులు కల్పించాలని పట్టణ ఆదర్శ వేదిక సభ్యులు అర్జీ అందజేశారన్నారు. రేపల్లె మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 10 వార్డులలోని ఓపెన్ థియేటర్‌లో అంగన్‌వాడీ సెంటర్స్, ఎలిమెంటరీ స్కూల్‌లో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆయా వార్డుల ప్రజలు అర్జీ అందించినట్లు తెలిపారు. ఇలా పలు సమస్యలపై అర్జీలు అందినట్లు చెప్పారు. సమస్యలను పరిశీలించి, పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



భట్టిప్రోలు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎంపీపీ దావూరి వెంకట లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, సర్పంచ్ దారా రవి కిరణ్మయిలు పేర్కొన్నారు. స్థానిక టీఎంరావు హైస్కూల్‌లో భేటీ బచావో–భేటీ పడావో–బాల్య వివాహలను అరికడదాం అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు సీడీపీవో విజయలక్ష్మి, ఎంఈవో ఎన్.దేవరాజ్, హెచ్‌ఎం చందలూరి రామకోటేశ్వరరావు, నాయకులు దారా చెన్నయ్య, దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజీ, కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంటలు

తెనాలిరూరల్: స్థానిక ఇస్లాంపేటలోని తూర్పు కాల్వకట్ట వెంబడి సోమవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. ఇక్కడి ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఉదయం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కింద వైపున ఉన్న వ్యర్థాలకు నిప్పంటుకోవడంతో మంటలు వ్యాపించాయి. స్థానికులు అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది మంటలు అదుపుచేశారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక దీపోత్సవం



పెదపులివర్రులో రాజరాజ నరేంద్రస్వామి



బాపట్ల అర్బన్: ప్రత్యేక అలంకరణలో ఉమా మహేశ్వరుడు



చెరుకుపల్లి: దీపాలు వెలిగిస్తున్న మహిళలు



చెరుకుపల్లి: గుళ్లపల్లి ఆనందీశ్వర స్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు



మోర్తోటలో ముక్తేశ్వరస్వామి..

కార్తిక మాసం మొదటి సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జామునే భక్తులు స్నానమాచరించి, ఆలయాలకు చేరుకుని కైలాస నాథుడిని దర్శించుకున్నారు. ఆలయాల్లో దీపాలు వెలిగించి, పూజలు నిర్వహించారు. రావి చెట్టు, వేపచెట్టు, గోమాతలను పూజిస్తూ కార్తిక మాస వ్రతాన్ని ప్రారంభించారు. స్వామివారికి సుప్రభాత సేవ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. కార్తిక మాసంలో సూర్య భగవానుడు తుల రాశిలో ఉండగా తెల్లవారు జామునే భక్తి శ్రద్ధలతో శివలింగార్చన చేయడం వల్ల సమస్త గ్రహ బాధలు తొలిగిపోయి, సకల కార్యాలు, మనో వాంఛలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం.

– భట్టిప్రోలు, రేపల్లె రూరల్, చెరుకుపల్లి

భక్తిశ్రద్ధలతో రామలింగేశ్వరునికి పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు



అభిషేకం చేస్తున్న అర్చకులు

బాపట్ల అర్బన్ : బాపట్ల ఎస్ఎన్‌పీ అగ్రహారం గంగాపర్వతవర్ధనీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయానికి కార్తీకమాసం మొదటి సోమవారం భక్తులు పోటెత్తారు. సోమలింగేశ్వరునిగా స్వామివారు దర్శనమిచ్చా రు. ఆలయ అర్చకులు కొల్లిపర వెంకట శివవరప్రసాద్, సహార్చకులు గూడూరు చిట్టిబాబు, పంగులూరి కొండిన్య, నెమలికంటి హనుమంతరావు, ఆలయ ధర్మకర్త ఆదూరి హరినారాయణ, యల్లాప్రగడ రమణ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

కళాశాలకు భవనం నిర్మించాలి

నిజాంపట్నం: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య సోమవారం పలు విద్యా సంస్థలను సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న వసతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాంపట్నం జూనియర్ కళాశాలకు పక్కా భవనం లేకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, పాలకులు భవనం ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. అనంతరం జూనియర్ కళాశాల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. కళాశాల కమిటీ కార్యదర్శి ప్రేమ్‌చంద్, అధ్యక్షులు విజయలక్ష్మి, సభ్యులు మురళీ, వెంకట గణేష్ పాల్గొరన్నారు.

8న అంగన్‌వాడీల సమ్మె

రేపల్లెరూరల్: అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8 నుంచి నిర్వహించ తలపెట్టిన నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)తెనాలి డివిజన్ నాయకురాలు జి. నాగమల్లేశ్వరమ్మ పిలుపు నిచ్చారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేసి, మాట్లాడారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. అంనగ్‌వాడీలు పాల్గొన్నారు. సమ్మెను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అధ్యక్షురాలు కె.ఝూన్సీ కోరారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీసును అందజేశారు. సీఐటీయూ నాయకులు మణిలాల్, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగనన్న పాలన స్వర్ణయుగం



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ రాధాకృష్ణమూర్తి

రేపల్లె: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన స్వర్ణ యుగాన్ని తలపిస్తోందని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. పట్టణంలోని 4, 5వార్డుల పరిధిలోని 5వ వార్డు సచివాలయ కార్యాలయం ఆవరణంలో సోమవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో ప్రజల మనస్సులను జగనన్న గెలిచారన్నారు. సంక్షేమ పథకాల క్యాలండర్‌ను ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, కౌన్సిలర్ నాగలక్ష్మి, లక్ష్మణబాబు పాల్గొన్నారు. మోళ్లగుంట గ్రామంలో వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు పీతా వెంకటేశ్వరరావు, సర్పంచ్ రేవు నాంచారమ్మ పాల్గొన్నారు.

ఓలేరులో.. రూ. 27.12 కోట్ల సంక్షేమ లబ్ధి

ఓలేరు(భట్టిప్రోలు): ఓలేరు సచివాలయం పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ మేరుగ రంగారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలో నవరత్నాల లబ్ధిదారుల డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. ఈ సచివాలయం పరిధిలో నవరత్నాల్లో భాగంగా డీబీటీ రూపేణా రూ.27.12 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందినట్లు ఈవోపీఆర్డీ, నోడల్ ఆఫీసర్ టి. ఊహారాణి, తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు నీలా సాంబమ్మ, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.



ఓలేరులో బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజా ప్రతినిధులు

ఇంటింటికీ ప్రచారం

వేమూరు: ఏపీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమం ప్రతి ఇంటి వద్దకు తీసుకెళ్లడం జరిగిందని షేక్ రఫీ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ప్రతి ఇంటి వద్దకు వెళ్లి.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు గురించి చెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చీకటి బుజ్జి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఈపూరు, సుగ్గనలంకలో రూ.24కోట్ల లబ్ధి

కొల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తోందని వైస్ ఎంపీపీ మురాల రాంబాబు అన్నారు. ఈపూరులంక సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా సచివాలయం పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈపూరులంక, సుగ్గునలంక గ్రామాలలోని లబ్ధిదారులకు రూ. 24.76 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. సర్పంచి మేకతోటి శ్రీకాంత్, ఈఓపీఆర్డీ రవిబాబు, నాయకులు సుగుణరావు, తోడేటి రత్నాకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వం పథకాలు ప్రజల వద్దకు

కుచ్చెళ్లపాడు(వేమూరు): కుచ్చెళ్లపాడు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలును వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. దాది సుబ్బారావు, సర్పంచ్ గాజుల వెంకట సుబ్బయ్య, వెల్లబాడు గ్రామ సర్పంచ్ బుల్లియ్య, మాజీ ఎంపీటీసీ అర్జునరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్' జరుగు ప్రాంతాలు

- భట్టిప్రోలు: పల్లెకోన సచివాలయంలో మంగళవారం సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ, వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరావు సోమవారం తెలిపారు.
- పిట్టలవానిపాలెం: చందోలు గ్రామంలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చందోలు–2 గ్రామ సచివాలయ పరిధిలో కార్యక్రమం జరుగుతుందని, బాపట్ల శాసన సభ్యుడు కోన రఘుపతి పాల్గొంటారని పేర్కొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాల ముగింపు



బహుమతులు ప్రదానం చేస్తున్న నజీర్ అహ్మద్, శివాజీ గణేషన్



రేపల్లె గ్రంథాలయంలో బహుమతుల ప్రదానం

బాపట్ల అర్బన్: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఎ. శివాజీ గణేషన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి ఆదర్శ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సయ్యద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ చరిత్ర తెలుసుకోవాలంటే గ్రంథాలయాల్లోనే సాధ్యమన్నారు. డాక్టర్ బి.శరత్ బోస్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకుని, విజ్ఞానాన్ని సముపార్జించుకోవాలన్నారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ వెలగా శ్రీనివాస రఘురాం, ఉపాధ్యాయురాలు సత్యవతి, పి.సి.సాయిబాబా, వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున, నరసింహారావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

రేపల్లె: పట్టణంలోని గ్రంథాలయంలో సోమవారం వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ పాల్గొని, గ్రంథాలయాల విశిష్టతను వివరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మున్సిపల్ కమిషనర్ విజయసారథి, వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, గ్రంథాలయ ఇన్‌చార్జ్ అధికారి కె.స్వాతికుమార్, సిబ్బంది డొక్కు బసవలక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఏబీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ టీసీ రవిచంద్ర కుమార్, వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, లైబ్రరీ ఇన్‌చార్జి డి.సంపూర్ణరావు పాల్గొన్నారు.

విజ్ఞాన సముపార్జనకు దోహదం..

భట్టిప్రోలు: మాటూరు రామారావు శాఖ గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. భట్టిప్రోలు సర్పంచ్ దారా రవి కిరణ్మయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు, నందం వెంకటేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎండీ ఖలీలుల్లా, విశ్రాంత హెచ్‌ఎం భట్టిప్రోలు జనార్దన ప్రసాద్, ఎంపీయూపీ స్కూల్ ఉపాధ్యాయులు వి. విజయలక్ష్మి పాల్గొన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన 32 మంది విద్యార్థులకు బహుమతులు, ప్రసంసా పత్రాలు అందజేశారు. గ్రంథాలయాధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ పర్యవేక్షించారు.

ప్రగతికి సోపానాలు

కొల్లూరు : గ్రంథాయల వారోత్సవాలు ముగింపు సందర్భంగా కొల్లూరు శాఖా గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వేమూరు మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ ఉప్పు శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ముగ్గులు, జాతీయ గీతాలాపన వంటి పోటీలలో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు సర్పంచి ఉషారాణి బహుమతులు ప్రదానం చేశారు. వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, కొల్లూరు సర్పంచి విజయ, వైఎస్సార్ సీపీ నాయకులు కమ్మెల సాంబశివరావు, కనపర్తి మోహన్‌రావు, ఉప్పు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిజాంపట్నంలో..

నిజాంపట్నం: గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా నిజాంపట్నం గ్రంథాలయంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఎంపీటీసీ సభ్యుడు మోపిదేవి హరనాథబాబు, గ్రంథలయ కమిటీ సభ్యులు తాజుద్దీన్, శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ గౌరీ శంకర్, గ్రంథాలయ అధికారిణి విజయలక్ష్మి బహుమతులు అందజేశారు.

అమర్తలూరులో..

అమర్తలూరు(వేమూరు): అమర్తలూరు మండల కేంద్రం గ్రంథాలయంలో వివిధ పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవర కొండ రాము, గ్రంథాలయాధికారిణి శ్రీదేవి పాల్గొన్నారు.

నల్లూరుపాలెంలో..

రేపల్లె రూరల్: నల్లూరుపాలెం గ్రంథాలయంలో వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో స్థానిక జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎస్.స్వర్ణలత పాల్గొని, మాట్లాడారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కేపీ నాయుడు, గ్రంథాలయ అధికారి పి.శివకృష్ణ పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

చుండూరు(భట్టిప్రోలు): చుండూరు మండలం వలివేరు గ్రంథాలయంలో సోమవారం వారోత్సవాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాధికారి ఎ.శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మాజీ జెడ్పీటీసీ గాదె శివరామ కృష్ణా రెడ్డి, సెయింట్ ఆన్స్ స్కూల్ పీడీ ప్రభుదాసు, ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం బీపీ లలిత కుమారి, పంచాయతీ కార్యదర్శి జి. రవికుమార్, ఉపాధ్యా యులు కె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యడ్లపల్లి(వేమూరు): చుండూరు మండలం యడ్లపల్లి గ్రంథాలయంలో సోమవారం వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుర్రా శ్రీనివాసరావు బహుమతులు పంపిణీ చేశారు.గ్రంథాయాధికారిణి బి.గిరిజా సందరి, పి.రమేష్, బి.బాలశౌరి, పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

కర్లపాలెం: స్థానిక గ్రంథాలయంలో వివిధ పోటీల విజేతలకు గ్రంథాలయాధికారిణి టీవీ రమణమ్మ ఆధ్వర్యంలో ఎంపీటీసీ కంకిపాటి హైమావతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావులు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమాల విజయవంతానికి సహకరించిన కేర్ స్వచ్ఛంద సంస్థకు గ్రంథాలయాధికారి రమణమ్మ ధన్యవాదాలు తెలిపారు.



వలివేరులో బహుమతుల ప్రదానం



కొల్లూరు గ్రంథాలయంలో..



భట్టిప్రోలు గ్రంథాలయంలో విద్యార్థులు..



బహుమతులు అందజేస్తున్న ఎంపీటీసీ..

పారదర్శకంగా కులగణన

రేపల్లె ఆర్డీవో బీఎస్ హేలా షారోన్

వెల్లటూరు(భట్టిప్రోలు): కులగణన పారదర్శకంగా నిర్వహించాలని రేపల్లె ఆర్డీఓ బీఎస్ హేలా షారోన్ పేర్కొన్నారు. వెల్లటూరు సచివాలయం ఆవరణలో సోమవారం కుల గణనపై ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు అధ్యక్షతన సచివాలయ సిబ్బంది, వలంటీర్లకు సర్వే కార్యక్రమం ఎలా నిర్వహించాలో ట్రైనర్ వెంకటేష్‌బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో షారోన్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి ఈ సర్వే ప్రారంభమవుతుందని వారం రోజుల్లో కులగణన పూర్తి చేయాలని ఆదేశించారు. కుల గణన వల్ల రాష్ట్రంలో ఏ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎంత మంది నివసిస్తున్నారో తెలుస్తుందన్నారు. వారి ఆర్థిక పరిస్థితులపై ఒక అవగాహన వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జ్ ఆర్ఐ శివరామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



కులగణన సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో షారోన్, అధికారులు

ప్రజలు సహకరించాలి

నగరం: అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కులగణన కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం కుల గణన కార్యక్రమంపై జరిగిన శిక్షణ తరగతుల సమావేశంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. కులగణనకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం రిసోర్స్ పర్సన్‌లు కులగణనపై శిక్షణ నిచ్చారు. తహసీల్దారు ఎం ప్రమీల, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ఈఓపీఆర్డీ ఆశాజ్యోతి పాల్గొన్నారు.

కుల గణనపై సమీక్ష

అమర్తలూరు(వేమూరు): గ్రామాల్లో కులాల గణాంకలపై పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లతో అమర్తలూరు ఎంపీడీవో సుభాని సోమవారం సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయి అధికారులు కుల గణన చేపట్టాలని ఆదేశించారు.

సంక్షేమ పథకాలకు ఇబ్బంది లేదు..

కొల్లూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కుల గణన వల్ల సంక్షేమ పథకాల అమలుకు, వర్తింపులకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్న అంశాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఐ. సత్యనారాయణరావు సూచించారు. స్థానిక కార్యాలయంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లకు సాధికార ఆర్థిక కుల గణనపై అవగాహన కల్పించారు. తహశీల్దారు ఎ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.